

# శ్రీ భగవాన్ గీత దాతలు



1. శ్రీ జున్న శ్రీనివాస్‌రెడ్డి గారు- ధర్మపత్ని లక్ష్మి పద్మావతి గారు
2. శ్రీ సాగి మట్టుపల్లి నరసింహమూర్తి గారు- ధర్మపత్ని వరలక్ష్మి గారు
3. శ్రీ కళ్ళం గురవయ్యగారు- సీతారావమ్మ గారు
4. శ్రీ గాదె ఆంజనేయులు గారు, అప్పారావు గారు బట్టువారిపల్లె గ్రామం
5. శ్రీ ఆనపరెడ్డి అమర ఆంజనేయరెడ్డిగారు, అప్పిరెడ్డి గారు పసర్లపాడు
6. శ్రీ తోట లాలయ్య గారు - ధర్మపత్ని తిరుపతమ్మ గారు
7. శ్రీ ఉస్తెల్లమూరి వెంకటరెడ్డి మండాది గారు
8. శ్రీ దోరెడ్ల అంజిగారు, కోటేశ్వరి గారు
9. శ్రీ భూలక్ష్మి గారు
10. శ్రీ తోట సత్యనారాయణగారు - ధర్మపత్ని పెద ఈశ్వరమ్మ గారు
11. శ్రీ గోపతి వెంకటేశ్వర్లు గారు- ధర్మపత్ని అనంతరావమ్మ గారు
12. శ్రీ తోట చెన్నయ్యగారు - ధర్మపత్ని నాగలక్ష్మి గారు
13. శ్రీ చింతా కోటయ్య గారు - ధర్మపత్ని రమణ గారు
14. శ్రీ చింతా వెంకటేశ్వర్లు గారు - ధర్మపత్ని పూర్ణమ్మ గారు
15. శ్రీ చింతా నాగయ్య గారు- ధర్మపత్ని చంద్రమ్మ గారు
16. శ్రీమతి చిల్లా పద్మ గారు (బచ్చమ్మగారి)
17. శ్రీ యర్రంశెట్టి కొండలు గారు - ధర్మపత్ని ఈశ్వరమ్మ గారు
18. శ్రీ తోట శివయ్య గారు - ధర్మపత్ని అలివేలమ్మ గారు





19. శ్రీమతి జవిశెట్టి చిన ఈశ్వరమ్మ గారు
20. శ్రీ జవిశెట్టి సావిత్రమ్మ గారు - కుమారుడు సురేష్ గారు
21. శ్రీ కొత్తపల్లి సాంబయ్య గారు - ధర్మపత్ని భూలక్ష్మి గారు
22. శ్రీ తోట వెంకటేశ్వర్లు గారు ధర్మపత్ని ధనమ్మ గారు
23. శ్రీ ఆవుల రమణారెడ్డి గారు, ధర్మపత్ని వరలక్ష్మి గారు
24. శ్రీ గోళ్ళ ప్రసాద్ గారు - ధర్మపత్ని అరుణ గారు
25. శ్రీ సూరె హరీష్ గారు- ధర్మపత్ని ప్రసన్న గారు
26. శ్రీ గజవల్లి సత్యనారాయణ గారు - ధర్మపత్ని కుమారి గారు
27. శ్రీ సామంతపూరి కృష్ణంరాజు గారు - ధర్మపత్ని లక్ష్మీ గారు
28. శ్రీ తోట శివ గారు- ధర్మపత్ని లింగమ్మ గారు
29. శ్రీమతి వంకాయలపాటి నారాయణమ్మ గారు
30. శ్రీ పోలూరి నరసింహారావు గారు ధర్మపత్ని పద్మావతి గారు
31. శ్రీ చీదెళ్ల బాలవెంకటేశ్వర్లు గారు, ధర్మపత్ని సీతమ్మ గారు
32. శ్రీ చీదెళ్ల సంతోష్‌కుమార్ గారు
33. శ్రీ అత్తులూరి మార్కొండయ్య గారు- ధర్మపత్ని సీతా మహాలక్ష్మి గారు
34. శ్రీ కొత్తమాసు సురేష్ గారు- ధర్మపత్ని లక్ష్మి గారు
35. శ్రీ కొత్తమాసు చిన్న అంకారావు- ధర్మపత్ని పెద నారాయణమ్మ గారు
36. శ్రీ కొత్తమాసు సుబ్రమణ్యం గారు
37. శ్రీ సూరె నాగేశ్వరరావుగారు - ధర్మపత్ని చిన నారాయణమ్మ గారు





38. శ్రీ సూరె సుధీర్ గారు - ధర్మపత్ని హిమబిందు గారు
39. శ్రీ నాదెళ్ల లక్ష్మి సుబ్బారావు గారు-ధర్మపత్ని లక్ష్మి నరసమ్మ గారు
40. శ్రీ కోట బ్రహ్మయ్య గారు - ధర్మపత్ని అనంత లక్ష్మి గారు
41. శ్రీ వుస్తేపల్లి లక్ష్మిచెన్నకేశవరావు - ధర్మపత్నిలక్ష్మి
42. శ్రీ చేపూరి శ్రీనివాసరావు గారు - ధర్మపత్ని శకుంతల గారు
43. శ్రీ ఆవుల రమణారెడ్డి- ధర్మపత్ని సునీత గారు మల్లపాలెం
44. శ్రీమతి సాని నాగమణి గారు
45. శ్రీ తోట రాంబాబు - ధర్మపత్ని మాధవి గారు
46. శ్రీ జవిశెట్టి బ్రహ్మయ్య గారు - ధర్మపత్ని రమాదేవి గారు
47. శ్రీ జవిశెట్టి కోటేశ్వరరావు గారు - ధర్మపత్ని గాలెమ్మ గారు
48. శ్రీ జవిశెట్టి వెంకటేశ్వర్లు (మొద్దయ్య)గారు - ధర్మపత్ని అచ్చమ్మ గారు
49. శ్రీమతి జవిశెట్టి తిరుపతమ్మ గారు
50. శ్రీ దొంగరి ఆంజనేయులు యోగి గారు
51. శ్రీ తోట వెంకటేశ్వర్లు గారు - ధర్మపత్ని మంగమ్మ గారు
52. శ్రీ పల్చూరి వెంకట సుబ్బారావు గారు దుర్గి గ్రామం
53. శ్రీ కొండ్రు వెంకటేశ్వర్లు గారు మందాది గ్రామం
54. శ్రీ వుపైలమూరి బ్రహ్మారెడ్డి గారు మందాది గ్రామం
55. శ్రీ జూలకంటి వెంకట పోలిరెడ్డి గారు వెల్దుర్తి గ్రామం
56. శ్రీ తోట కోటయ్య - ధర్మపత్ని లింగమ్మ గారు





57. శ్రీ జవిశెట్టి నారాయణ గారు - ధర్మపత్ని బాలమ్మ గారు
58. శ్రీ తోట లచ్చయ్య గారు - ధర్మపత్ని పద్మ గారు
59. శ్రీ జవిశెట్టి వెంకటేశ్వర్లు గారు - ధర్మపత్ని తిరుపతమ్మ గారు
60. శ్రీ తోట వెంకటేశ్వర్లు గారు ధర్మపత్ని వీరమ్మ గారు
61. శ్రీ యర్రంశెట్టి ఈశ్వరరావుగారు -ధర్మపత్ని ధనలక్ష్మి గారు
62. శ్రీ చీదెళ్ల వెంకటేశ్వర్లు గారు - ధర్మపత్ని విజయలక్ష్మి గారు
63. శ్రీ చీదెళ్ల పెదబాల వెంకటేశ్వర్లు గారు - ధర్మపత్ని సావిత్రమ్మ గారు
64. శ్రీ చీదెళ్ల సుబ్బారావు గారు - ధర్మపత్ని శ్రీదేవి ప్రసన్న గారు
65. శ్రీ చీదెళ్ల సంతోష్‌కుమార్ గారు - ధర్మపత్ని అనూష గారు
66. శ్రీ అన్నా మాధవ్ గారు - ధర్మపత్ని శ్రీదేవి గారు
67. శ్రీమతి బండ్లమూడి లక్ష్మమ్మ గారు
68. శ్రీ కావూరి సుబ్బయ్య గారు - ధర్మపత్ని జయమ్మ గారు
69. శ్రీ చేకూరి నారాయణ గారు - ధర్మపత్ని అరుణ గారు
70. శ్రీ చిలుకూరి జయరామిరెడ్డి గారు - ధర్మపత్ని లక్ష్మమ్మ గారు
71. శ్రీ టంగుటూరి రామసుబ్బారావు గారు - ధర్మపత్ని సరస్వతి గారు
72. శ్రీ దేవకి బ్రహ్మానందరావు గారు - ధర్మపత్ని సీతారాజ్యం గారు
73. శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ రావు గారు
74. శ్రీ అత్తులూరి రవికిషోర్ గారు ధర్మపత్ని లక్ష్మి గారు
75. అత్తులూరి స్వరూప్ కుమార్ గారు ధర్మపత్ని లక్ష్మీభవాని గారు



# గీతను పారాయణం చేయు పద్ధతి



గీతను పారాయణము  చేయుటకు ఈ క్రింది శ్లోకములను నుచ్చరించుచు వందన మాచరించవలయును

### ఓం శ్రీకృష్ణపరబ్రహ్మణే నమ:

ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే
ఓం గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణు: గురుదేవో మహేశ్వర:
గురు సాక్షాత్ పరబ్రహ్మతస్మై శ్రీగురవే నమ:
ఓం అఖండమండలాకారం వ్యాప్తంయేనచరాచరమ్
తత్పదం దర్శితమ్ యేన తస్మై శ్రీ గురవే నమ:
ఓం బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞాన మూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం  తత్వమస్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వదీసాక్షిబూతం
బాహాతీతం త్రిగుణ రహితం సద్గురుంతం నమామి
ఓంకార బిందు సంయుక్తం నిత్యం ధ్యాయన్తి యోగిన:
కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమోనమ:





ఓం సరస్వతీ నమస్తుభ్యం వరదేకామరూపిణి
విధ్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతిమేసదా

ఓం ఆపద మపహర్తారం ధాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం

ఓం మనోజవం మారుతతుల్య వేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం
వాతాత్మజం వానర యూధముఖ్యం
శ్రీరామదూతం శిరసానమామి

ఓం కృష్ణం కమలపత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనమ్
వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిమ్.

ఓం వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే
నమోవైబ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమ:

ఓం నారాయణంనమస్కృత్య నరంచైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్.

ఈ ప్రకారముగా వందన మాచరించిన పిదప భగవంతుడగు శ్రీకృష్ణమూర్తిని, శ్రీ వేదవ్యాస మహర్షిని, గీతాగ్రంథమును భక్తి పూర్వకముగా పూజించవలయును.





పిమ్మట ఈ క్రింది విధముగ పారాయణమును ఉపక్రమింపవలెను. (పారాయణము చేయునపుడు మనస్సు శ్రీకృష్ణపరమాత్మయందును, గీతాభావార్థయందును సంలగ్నమై యుండవలెను. కురుక్షేత్ర రణరంగమున ఇరుసేనల మధ్య రథముపై గూర్చొని శ్రీకృష్ణపరమాత్మ దీనవదనుడై యున్న అర్జునునకు హితబోధ గావించుచున్న దృశ్యమును హృదయఫలకమున చిత్రించుకొనవలయును. మరియు తన్నర్జునునిగా భావించుకొని సాక్షాత్ శ్రీకృష్ణమూర్తి ఎదురుగనుండి తనకు బోధించుచున్నట్లు ఊహించవలెను. ఇవ్విధముగ పారాయణ సమయమున చిత్తమెంతెంత ఏకాగ్రముగా నుండునో, ఫలితమున్ను అంతంత అధికముగా గలుగుచుండును) పారాయణముయొక్క వినియోగమును ఈ క్రింద తెలుపబడిన రీతిన జరుపవలయును.

## వినియోగము:-

కుడిచేతి ఉంగరపు వ్రేలికి దర్భయొక్క పవిత్ర ధరించి చేతితో నీళ్ళుతీసుకొని ఈ క్రింది వాక్యమునుపలికి పళ్ళెములో వదలవలెను.





ఓమ్ అస్య శ్రీ భగవద్గీతాశాస్త్ర మహామన్త్రస్య శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషి: అనుష్టుప్ఛందు: శ్రీకృష్ణపరమాత్మదేవతా, అశోచ్యానన్వశోచస్త్వమితి బీజం. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి శక్తి: అహం త్వా సర్వపాపేభ్యోమోక్షయిష్యామిమాశుచు ఇతికీలకమ్, మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ర్పసాదాత్తరిష్యసీతి కవచం కిరీటినం గదినం చక్రహస్త మిత్యస్త్రమ్, అనాది మధ్యాస్త మస్తు వీర్యమితి ధ్యానమ్, జ్ఞానయజ్ఞేన భగవదారాధనార్థే శ్రీకృష్ణపరమాత్మ ప్రీత్యర్థే గీతాపారాయణే జపే వినియోగ:

(పిమ్మట కరన్యాస, అంగన్యాసములను గావించవలెను. ఆ పద్ధతి ఈక్రింద తెలుపబడుచున్నది. తనయొక్క అవయవము లన్నియు పరమాత్మ చైతన్యముచే, సత్తచే పరిపూర్ణమై యున్నవని భావించుటయే 'న్యాసము' యొక్క ఉద్దేశ్యము. దీనినే జపించువాడు, లేక పారాయణము సలుపువాడు మంత్రమయుడై ఆ యా మంత్రదేవతలచే రక్షింపబడుచుండును. మరియు నతనికి





బాహ్యాభ్యంతరములు శుద్ధమగును, దివ్యబలము చేకూరును సాధన నిర్విఘ్నముగ జరిగి పరమలాభదాయకమై యొప్పును.)

**కరన్యాసము:-**

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావక:

ఇతి అంగుష్టాభ్యాం నమ:

(ఈ మంత్రమును పఠించిరెండు చేతుల బొటనవ్రేళ్లను రెండు చూపుడు వ్రేళ్ళతో స్పృశింపవలెను.)

నచైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుత:

- ఇతి తర్జనీభ్యాంనమ:

అచ్ఛేద్యోఽయమదాహ్యోఽశోష్య ఏవచ

- ఇతి మధ్యమాభ్యాం నమ:

నిత్య సర్వగత: స్థాను రచలోఽయం సనాతన:

- ఇత్యనామికాభ్యాం నమ:





**పశ్యమే పార్థ రూపాణి శతశో ఽథ సహస్రశ:**

**- ఇతి కనిష్ఠికాభ్యాం నమ:**

**నానావిదాని దివ్యాని నానావర్ణాకృతీని చ**

**- ఇతి కరతలకరపృష్ఠాభ్యాం నమ:**

(అనుచు కుడిచేతిక్రింద ఎడమచేతిని, ఎడమచేతిక్రింద కుడి చేతిని ఉంచవలెను. అనగా అరచేతులు, వాని వెనుకవైపులు క్రమముగా తాకవలెను.)

(ఈ ప్రకారముగా కరన్యాసము గావించి అటు పిమ్మట అంగన్యాసము చేయవలెను.)

**అంగన్యాసము:-**

**నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పాపక:**

**- ఇతి హృదయాయ నమ:**

(అని చెప్పి కుడిచేతితో హృదయమును తాకవలెను.)

**నచైనం క్లేదయన్త్యాపో నశోషయతి మారుత:**

**- ఇతి శిరసే స్వాహా**

(అని చెప్పి శిరస్సును తాకవలెను.)





**అచ్ఛేద్యో౽ యమదాహ్యో౽ యమక్లేద్యో౽ శోష్యఏవ**

**- ఇతి శిఖాయై వషట్**

(అని పఠించి శిఖను తాకవలెను.)

**నిత్య సర్వగత: స్థాణు రచనలో౽యం సనాతన:**

**- ఇతి కవచాయ హుమ్**

(అని చెప్పి కుడిచేతితో ఎడమ భుజమును, ఎడమ చేతితో కుడిభుజమును స్పృశించవలెను.)

**పశ్య మే పార్థ రూపాణి శతశో౽థ సహస్రశ:**

**- ఇతి నేత్రత్రయాయవౌషట్**

(అని పఠించి కుడిచేతితో నేత్రములను తాకవలెను.)

**నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ**

**- ఇత్యస్త్రాయ ఫట్**

(అని పఠించి కుడిచేతిని శిరస్సుచుట్టును త్రిప్పి చూపుడు, మధ్యమ వేళ్ళతో ఎడమచేతిమీద చప్పట్లు కొట్టవలెను.)

(ఈ ప్రకారముగా న్యాసమొనర్చి అటుపిమ్మట మనస్సును నలుదిక్కుల నుండి మరలించి ఏకాగ్రతతో భక్తిపూర్వకముగా పరమాత్మను ధ్యానించవలయును.)





## ధ్యానము:-

ఓమ్ పారాశర్యవచ: సరోజమమలం గీతార్థగన్ధోత్కటం
నానాఖ్యానక కేసరం హరికథా సంబోధనాబోధితమ్

లోకే సజ్జనషట్పదైరహరహ: పేపీయమానం ముదా
భూయద్భారతపఙ్కజం కలిమలప్రధ్వంసిన:శ్రేయసే,

ప్రపన్న పారిజాతాయ త్రోత్రవేత్రైకపాణయే
జ్ఞానసముద్రాయ కృష్ణాయ గీతామృత దుహే నమ:

వసుదేవసుతం దేవం కంసచాణూరమర్ధనమ్
దేనకీ పరమానందం కృష్ణం వన్దే జగద్గురుమ్.

భీష్మద్రోణతటా జయద్రథజలా గాన్ధారనీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహనీ కర్ణేన వేలకులా

అశ్వత్థామవికర్ణ ఘోర మకరా దుర్యోధనావర్తినీ
సోత్తిర్ణా ఖలు పాణ్డవై రణనదీ కైవర్తక: కేశవ:





మూకం కరోతి వాచాలం పఙ్గుం లఙ్ఘయతే గిరిమ్
యత్కృపా తమహం వన్దే పరమానన్ద మాధవమ్

యం బ్రహ్మావరుణేన్ద్రరుద్రమరుతస్తున్వన్తిదివ్యై:స్తవై:
వేదైస్సాంగపదక్రమోపనిషదైర్గాయన్తియం సామగా:

ధ్యానావస్థిత తద్గతేనమనసా పశ్యన్తి యం యోగినో
యస్యాన్తం నవిదు: సురాసుగణా దేవాయ తస్మై నమ:

ఓం నమో స్తుతే న్యాస విశాలబుద్ధే
పుల్లారవిన్దాయతపత్రనేత్ర
యేన త్వయా భారతతైలపూర్ణ:
ప్రజ్వాలితో జ్ఞానమయ: ప్రదీప:

పార్థాయప్రతిబోధితాం భగవతానారాయణేన స్వయం
వ్యాసేనగ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతం
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీం
అంబత్వామనుసందధామి భగవద్గీతే భవద్వేషినీమ్.





సంసారసాగరం ఘోరం తర్తుమిచ్ఛతి యో నర:
గీతానావం సమాసాద్య పారం యాతి సుఖేన స:
సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాలనన్దన:
పార్థోవత్స: సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతంమహత్.
మలనిర్మోచనం పుంసాం జలస్నానం దినేదినే
సకృద్గీతామ్భసి స్నానం సంసార మలమోచనమ్.

( ప్రకారముగా శ్రీకృష్ణపరమాత్మను, శ్రీ వేదవ్యాసులను, గీతామాతను ధ్యానించి ఆ పిదప గీతాపారాయణము చేయుట మంచిది. పారాయణము పూర్తి అయినపిదప గీతా మహాత్యమును చదువవలెను. శిష్టాచారము ఇరువదిమూడు శ్లోకములతో గూడిన (వరాహపురాణాంతమగు) గీతామహాత్యము ఎక్కువగా వాడుకలో కలదు. ఆయ్యది ఈ క్రింద పొందుపరచబడినది. పారాయణానంతరము అందు రెండు శ్లోకములు చదువవచ్చును.)



# విషయసూచిక




| క్ర. సంఖ్య | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | గీతా మహాత్మ్యము | 1 |
| 2. | భగవాన్‌గీత (అర్జున విషాదయోగము) | 18 |
| 3. | భగవాన్‌గీత (సాంఖ్యయోగము) | 49 |
| 4. | భగవాన్‌గీత (కర్మయోగము) | 102 |
| 5. | భగవాన్‌గీత (జ్ఞానయోగము) | 134 |
| 6. | భగవాన్‌గీత (కర్మసన్యాసయోగము) | 166 |
| 7. | భగవాన్‌గీత (ఆత్మసంయమ యోగము) | 188 |
| 8. | భగవాన్‌గీత (విజ్ఞాన యోగము) | 224 |
| 9. | భగవాన్‌గీత (అక్షరపరబ్రహ్మయోగము) | 317 |
| 10. | భగవాన్‌గీత (రాజవిద్యా రాజగుహ్యయోగము) | 338 |
| 11. | భగవాన్‌గీత (విభూతి యోగము) | 363 |
| 12. | భగవాన్‌గీత (విశ్వరూపసందర్శన యోగము) | 393 |
| 13. | భగవాన్‌గీత (భక్తి యోగము) | 437 |
| 14. | భగవాన్‌గీత (క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము) | 454 |
| 15. | భగవాన్‌గీత (గణత్రయ విభాగయోగము) | 481 |
| 16 | భగవాన్‌గీత (పురుషోత్తమ ప్రాప్తియోగము) | 502 |
| 17. | భగవాన్‌గీత (ధైవారసురసమ్వద్ యోగము) | 519 |
| 18. | భగవాన్‌గీత (శ్రద్ధాత్రయ యోగము) | 537 |
| 19. | భగవాన్‌గీత (మోక్షసన్యాస యోగము) | 568 |



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# గీతా మహాత్మ్యము

## ధరోవాచ:-

ఓం భగవన్ పరమేశాన
భక్తి రవ్యభిచారిణీ,
ప్రారబ్ధం భుజ్యమానస్య
కథం భవతి హే ప్రభో 1

**తాత్పర్యం:**

భగవంతుడా!భూదేవి విష్ణుభగవానుని గూర్చి ఇలా ప్రశ్నిం చెను. ఓ భగవానుడా పరమేశ్వరా ప్రభూ ప్రారబ్ధము అను







భవించువానికి అచంచలమైన భక్తి ఎలా కలుగగలదో శ్రీవిష్ణువు చెప్పెను.

**శ్రీవిష్ణురువాచ: -**

**ఓం ప్రారబ్ధం భుజ్యమానో ఽపి**
**గీతాభ్యాసరత స్సదా,**
**స ముక్తస్స సుఖీ లోకే**
**కర్మణా నోపలిప్యతే.** 2

ఓ భూదేవి! ప్రారబ్ధము అనుభవించుచున్నా ఎవ్వడు సదా గీతాభ్యాసము నందు నిరతుడై ఉంటాడో అట్టి వాడు ముక్తుడై కర్మలచే అంట బడక ఈలోకమున సుఖముగా ఉండును.







ఓం మహాపాపాది పాపాని
గీతాధ్యానం కరోతిచేత్,
క్వచిత్స్పర్శం న కుర్వన్తి
నలినీదల మంభసా. 3

తామరాకును నీరు అంటనట్లు గీతాభ్యాసము చేయువానిని మహాపాపములు కూడా కొంచమైనను అంటవు.

ఓం గీతాయా: పుస్తకం యత్ర
యత్ర పాఠ: ప్రవర్తతే,
తత్రసర్వాణి తీర్థాని
ప్రయాగాదీని తత్రవై. 4

ఎక్కడ గీతాగ్రంధము ఉండునో మరియు ఎక్కడ గీతాపారా







యణము జరుగుచుండునో అక్కడ ప్రయాగ మొదలైన సమస్త తీర్థములు ఉండును.

ఓం సర్వే దేవాశ్చ ఋషయో
యోగిన: పన్నగాశ్చయే
గోపాలా గోపికావాఽపి
వారదోద్ధవ పార్షదై:
సహాయో జాయతే శీఘ్రం
యత్ర గీతా ప్రవర్తతే. 5

ఎక్కడ గీతాపారాయణము జరుగుచున్నదో అచ్చటికి సమస్త దేవతలు, ఋషులు, గోపాలురు, యోగులు, నాగులు, భగవత్ పార్శ్వవర్తులగు నారద ఉద్దవాదులు వచ్చి శీఘ్రము







గా సహాయము చేస్తారు.

**ఓం యత్ర గీతావిచారశ్చ**
**పఠనం పాఠనం శ్రుతం,**
**తత్రాహం నిశ్చితం పృథ్వి**
**నివసామి సదైవ హి. 6**

ఓ భూదేవి ఎక్కడ గీతను గురించి విచారణ పఠనము బోధనము శ్రవణం జరుగుచున్నదో అచ్చట నేనే ఎల్లప్పుడునూ తప్పకుండా నివసిస్తాను.

**ఓం గీతాశ్రయోఽహం తిష్ఠామి**
**గీతా మే చోత్తమం గృహమ్,**
**గీతా జ్ఞాన ముపాశ్రిత్య**







## త్రీన్లోకాన్పాలయామ్యహమ్. 7

నేను గీతను ఆశ్రయించుకొని ఉన్నాను. గీతయే నాకు ఉత్త మమైన నివాస గృహము. మరియు గీతాజ్ఞానమును ఆశ్ర యించియే మూడు లోకములను నేను పరిపాలించు చున్నాను.

**ఓం గీతా మే పరమా విద్యా**
**బ్రహ్మరూపా న సంశయః,**
**అర్థమాత్రాక్షరా నిత్యా**
**స్వానిర్వాచ్య పదాత్మికా. 8**

గీత నాయొక్క పరమవిద్య మరియు అది బ్రహ్మ స్వరూపం ఇక్కడ సంశయము ఏమియు లేదు. మరియు అది ప్రణవ

ము యొక్క నాల్గవ పాదమగు అర్ధమాత్రా స్వరూపము అది నాశ రహితమైనది. ముఖ్యమైనది, అనిర్వచనీయ మైనది.

**ఓం చిదానన్దేన కృష్ణేన**
**ప్రోక్తా స్వముఖతోఽర్జునమ్,**
**వేదత్రయీ పరానన్దా**
**తత్త్వార్థజ్ఞానమంజసా. 9**

సచ్చిదానంద స్వరూపుడైన శ్రీకృష్ణ పరమాత్మచే ఈ గీత స్వయముగా అర్జుననకు చెప్పబడినది. ఇది మూడు వేదముల సారము. పరమానందం తనను ఆశ్రయించిన వారికి ఇది తత్వజ్ఞానమును శీఘ్రముగా కలుగజేయును.

**ఓం యోఽష్టాదశ జపేన్నిత్యం**







నరో నిశ్చలమానస:,
జ్ఞానసిద్ధిం స లభతే
తతో యాతి పరం పదమ్. 10

ఏ మనుజుడు నిశ్చల స్థితుడై పదునెనిమిది అధ్యాయములను, గీతను పారాయణము నిత్యము చేయుదురో అతడు జ్ఞాన సిద్ధిని పొంది దాని ద్వారా పరమాత్మ పదమును పొందును.

ఓం పాఠేఽసమర్థస్సంపూర్ణే
తదర్థం పాఠ మాచరేత్,
తదా గోదానజం పుణ్యం
లభతే నాత్ర సంశయ:. 11







గీత మొత్తము చదువలేనివారు దాని యందు సగభాగమైన ను పఠించవలెను. దాని వల్ల గోదానము వలన కలుగు పుణ్యము లభించును. ఈ విషయములో సందేహం లేదు.

**ఓం త్రిభాగం పఠమానస్తు**
**గంగాస్నానఫలం లభేత్,**
**షడంశం జపమానస్తు**
**సోమయాగఫలం లభేత్.** 12

గీత యొక్క మూడవ భాగం పారాయణం చేసిన వారికి గంగా స్నానం వలన కలుగు ఫలము చేకూరును. ఆరవ భాగము పఠించిన వారికి సోమయాగ ఫలము లభించును.

**ఓం ఏకాధ్యాయం తు యో నిత్యం**
**పఠతే భక్తి సంయుతః,**







**రుద్రలోక మవాప్నోతి**
**గణోభూత్వా వసేచ్చిరమ్.** 13

ఎవరు గీత యందలి ఒక్క అధ్యాయమును భక్తితో కూడి నిత్యము పఠిస్తూ ఉండునో అతడు రుద్ర లోకములను పొంది అక్కడ రుద్రగణములలో ఒకడై చిరకాలము వశించును.

**ఓం అధ్యాయ శ్లోకపాదం వా**
**నిత్యం యః పఠతే నరః,**
**స యాతి నరతాం యావ**
**న్మనుకాలం వసున్ధరే.** 14







ఓ భూదేవి ! ఒక అద్యాయ మందలి నాల్గవ భాగమున నిత్యము పారాయణము చేయుదురో అతడు ఒక మన్వతర కాలము మానవ జన్మను పొందును.

**ఓం గీతాయా: శ్లోక దశకం**
**సప్త పంచ చతుష్టయమ్,**
**ద్వౌత్రీనేకం తదర్ధం వా**
**శ్లోకానాం య: పఠేన్నర: 15**

**ఓం చన్ద్రలోక మవాప్నోతి**
**వర్షణా మయుతం ధ్రువమ్,**
**గీతాపాఠసమాయుక్తో**







## మృతో మానుషతాం వ్రజేత్. 16

గీత యందలి పది శ్లోకములు ఏడు, అయిదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి చివరకు అర్థశ్లోకమును ఎవడు పఠించునో అతడు చంద్రలోకములను పొంది అచట పది వేల సంవత్సరములు సుఖముగా ఉండును. దీన యందు సంశయము లేదు. గీతను పఠించుచు ఎవరు మరణించునో వారు ఉత్తమమగు మానవ జన్మను పొందును.

## ఓం గీతాభ్యాసం పునఃకృత్వా
## లభతే ముక్తి ముత్తమామ్,
## గీతేత్యుచ్చారసంయుక్తో
## మ్రియమాణో గతిం లభేత్. 17







ఆ విధంగా మానవుడు జన్మించి గీతాభ్యాసమును మరల చేస్తూ ఉత్తమమైన మోక్షమును పొందును. గీతా గీతా అని ఉచ్ఛరించుచు ప్రాణములను విడుచు వాడు మోక్షగతి లభించును.

**ఓం గీతార్థ శ్రవణాసక్తో**
**మహాపాపయుతోఽపి వా**
**వైకుంఠం సమవాప్నోతి**
**విష్ణువా సహ మోదతే.** 18

మహాపాపాత్ముడు అయినను గీతార్థమును వినుట యందు ఆసక్తి కలవారైన వానికి వైకుంఠమును పొంది అక్కడ విష్ణువుతో సహా ఆనందమును పొందుచున్నారు.







ఓం గీతార్థం ధ్యాయతే నిత్యం
కృత్వా కర్మాణి భూరిశః,
జీవన్ముక్తస్స విజ్ఞేయో
దేహాన్తే పరమం పదమ్. 19

ఎవరు గీతార్థమును చింతన చేయుచున్నారో అతడు అనేక కర్మలు ఆచరించినా జీవన్ముక్తుడు అని చెప్పబడును. మరియు దేహము విడిచిన తరువాత అతడు పరమాత్మ పదమును పొందును.

ఓం గీతామాశ్రిత్య బహవో
భూభుజో జనకాదయః,
నిర్ధూతకల్మషా లోకే





**గీతాయాతా: పరమం పదమ్.**

**20**

ఈ లోకమున గీతను ఆశ్రయించి జనకాదులైన రాజులు అనేకులు పాపరహితులై పరమాత్మ పదమును పొందిరి.

**ఓం గీతాయా: పఠనం కృత్వా**

**మహాత్మ్యం నైవ య: పఠేత్,**

**వృథా పాఠో భవేత్తస్య**

**శ్రమ ఏవ హ్యుదాహృత:. 21**

గీతను పఠించిన తరువాత మహాత్మ్యమును ఎవరు పఠింప కుండా ఉండునో వారి పారాయణము తగిన ఫలము ఇవ్వక వ్యర్థమే అగును. కావున అట్టి వాని గీతా పఠనము శ్రమ మాత్రమే అని చెప్పబడిరది.







ఓం ఏతన్మాహాత్మ్యసంయుక్తం
గీతాభ్యాసం కరోతి యః,
స తత్ఫల మవాప్నోతి
దుర్లభాం గతిమాప్నుయాత్. 22

ఈ మహాత్మ్యంతో పాటు గీతా పారాయణము చేయువాడు పైన తెలుపబడిన ఫలములను పొంది దుర్లభమైన సద్గతిని పొందగలడు.

సూత ఉవాచ:-
ఓం మహాత్మ్య మేతద్గీతాయా
మయా ప్రోక్తం సనాతనం,







## గీతాన్తే చ పఠేద్యస్తు
## యదుక్తం తత్ఫలం లభేత్. 23

సూతుడు చెప్పెను.! శౌనకాది మహర్షులారా,! ఈ ప్రకారం
గా సనాతనమైనట్టి గీతా మహా త్యమును నేను మీకు
చెప్పితిని. ఇటువంటి దానిని గీతాపారాయణము అనంత
రము ఎవ్వడు పఠించునో వారికి పైన తెలిపిన ఫలమును
పొందును.ఇతి శ్రీవరాహపురాణే శ్రీ గీతామహాత్యం
సంపూర్ణము.

## ఓమ్ తత్ సత్.